నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 25, జనవరి 2025 పేజీలు - 8


## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో వివిధ వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్‌క్లబ్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కడారు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సంద్ర శివలను శాలువాతో, పూలమాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జిలకర్ర రామస్వామి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జాన్‌పహడ్ దర్గా మతసామరస్యానికి ప్రతీక

- సంవత్సరకాలంలోనే రూ.400 కోట్లతో పాలకవీడు మండలాభివృద్ధి
- రూ. 1.30కోట్లతో జాన్‌పహడ్‌లో మౌలిక వసతుల ఏర్పాటు
- అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్‌కార్డులు అందచేస్తాం
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



పాలకవీడు, మేజర్‌న్యూస్ : జాన్‌పహడ్ దర్గా హిందూ, ముస్లింల ఆరాధ్య దైవమని,మత సామరస్యానికి పత్రీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుకవ్రారం మండలంలోని జాన్‌పహడ్ సైదులు బాబా దర్గా ఉర్సు ఉత్సవాల ప్రధాన ఘట్టం అయిన గంధం ఊరేగింపు కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి ఉత్తమ్ ముజావర్ జానీబాబా ఇంటి వద్ద నుండి సందల్‌ఖానా వరకు పవిత్ర గంధాన్ని ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు.అనంతరం స్థానిన కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ జాన్‌పహడ్ సైదులు బాబాను దర్శించుకోవడం నా అదృష్టమని, మత సామరస్యానికి ప్రతీక జాన్‌పహడ్ దర్గా అని, ముస్లింలతో పాటు హిందూవులు అదే స్థాయిలో దర్శించుకుంటారని అన్నారు. ప్రజలందరూ పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్ధించానని, మరోసారి ప్రజలకు సేవచే సే మా ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని ప్రార్ధించానని తెలిపారు. మండలంలో ఒక సంవత్సరం కాలంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని, జాన్‌పహడ్ రూ.1.30 కోట్లతో రోడ్లు,టాయిలెట్స్ లాంటి ఎన్నో మౌలిక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. రూ.270 కోట్లతో జవహర్ నెహ్రూ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించి సామర్థ్యాన్ని 5600 ఎకరాల నుండి 10వేల ఎకరాలకు నీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడానని, లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించి భూమి సేకరించడం పూర్తి అయినదని, ఇటీవలే అట్టి ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందని, మెటల్ రోడ్డు కొరకు ఒక కోటి రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. రూ.33.80 కోట్ల రూపాయలతో బె ట్టెతండా లిఫ్ట్ ఏర్పాటుకు పనులు , భూసేకరణ మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు రూ.30కోట్లతో డబుల్‌రోడ్డు, రూ.9కోట్లతో అలింగాపురం నుండి పాలకవీడు వరకు డబుల్‌రోడ్డు,రూ.7.5కోట్లతో బెట్టెతండా చెక్‌డ్యాం నిర్మిస్తున్నామని, రూ.3.5కోట్లతో బెట్టెతండా నుండి శూన్యపహడ్ వరకు పంచాయతీరాజ్‌రోడ్డు, రూ.1.8కోట్లతో మూసిఒడ్డుసింగారం నుండి పాలకవీడు మండల కేంద్రంలో ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు రూ.2.6కోట్లతో తహసీల్దార్ కార్యాలయం,రూ.2.6 కోట్లతో పోలీస్‌స్టేషన్, రూ.2.6కోట్లతో ఎంపిడివో కార్యాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకుని పనులు ప్రారంభం చేసుకున్నామని, రూ.1.4కోట్లతో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం నిర్మిస్తున్నామని, మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధిహామీ పథకం కింద రూ.5 కోట్లతో సిసి రోడ్లు నిర్మించామని,రూ.60లక్షలతో తాగునీరు వసతి ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచి వారి బాగోగుల కోసం నేను, నా భార్య పద్మావతి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు.పదేళ్లలో ఒక వ్యక్తికి కూడా రేషన్ కార్డులు మంజూరు చేయని గత పాలకులు ప్రజలను గందరగోళం చేస్తున్నారని అర్హులైన చివరి వ్యక్తి వరకు రేషన్‌కార్డు అందిస్తామన్నారు. గత పాలకులు పదేళ్ల కాలంలో ఒక్క ఇల్లు ఇవ్వకుండా కాలయాపన చేసారు కానీ మీరు ఎన్నుకున్న ప్రజాప్రభుత్వం రూ.22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా అర్హత ఉన్న అందరికి రూ.5లక్షలు,ఎస్సీ,ఎస్టీలకు అదనంగా మరో లక్ష ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని, సాగుచేయు ప్రతి ఎకరాకు రైతు భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని, రైతు కూలీలకు ఇందిర మ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని మంత్రి తెలిపారు. క్యాబినెట్ అందరం కలసి రాష్ట్ర ప్రజలకు అన్ని పథకాలు అందించే విధంగా ప్రణాళిక రూపొందించామని, గత వానాకాలం పండిన పంట ప్రతి గింజను కొనుగోలు చేశామని, భారతేదేశంలోనే వరి ఉత్పత్తి 155 లక్షల మెట్రిక్ టన్నులతో తెలంగాణ అగ్రగామిగా ఉందని, యాసంగి 100 లక్షల మెట్రిక్ టన్నులు రావోచ్చని, సన్నరకాల ధాన్యానికి రూ.500లు బోనస్ ఇచ్చామని, ఈ రబీలో కూడా సన్నాలకు బోనస్ ఇవ్వబోతున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సైదులుబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి ప్రజలకు మంచి ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందిస్తుందన్నారు. గత పాలకులు పదేండ్లు ప్రజలతో గ్రామసభలు నిర్వహించలేదు కానీ ప్రజా ప్రభుత్వం ప్రజల మధ్యనే గ్రామసభలను పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, డియస్‌పి శ్రీధర్‌రెడ్డి, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మీనరసింహారావు,వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని,మాజీ ఎంపిపి గోపాల్,మాజీ జడ్‌పిటిసి మోతీలాల్,ముజావర్ జానీబాబా, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే ధ్యేయం

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే ధ్యేయం అని మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్ రెడ్డితో కలిసి మునుగోడులోని నీటి వనరుల అభివృద్ధి పై సమీక్ష నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని నీటి వనరులను పటిష్టం చేసే దిశగా కార్యచరణ రూపొందించాలని సూచించారు. మొదటి విడతగా122 చెరువులు, 18 చెక్ డ్యాన్స్, 19 సబ్ సర్ఫేస్ డైక్స్ అభివృద్ధి చేయాలన్నారు. శివన్నగూడెం రిజర్వాయర్ నుండి నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలను సస్యశ్యామలం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. రాబోయే వానాకాలం సీజన్ వరకు ఈ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జకి ఫోన్ చేశారు. ఒకవైపు చిన్న నీటి వనరులను ఒడిసిపడుతూనే మరోవైపు భారీ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

## ఆడపిల్లలు చదువుకుంటే ఏదైనా సాధ్యం

### జిల్లా కలెక్టరు ఇలా త్రిపాఠి





*నల్గొండ జిల్లా బ్యూరో*

శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద నుండి విద్యార్థినుల మహిళలతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో పై ఏర్పాటు చేసిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడ పిల్లలను చదివించాలని, వారు చదువుకుంటే ఏదైనా సాధ్యమని అన్నారు. ప్రధానమంత్రి, ఉపాధ్యాయులు కావాలన్నా లక్ష్యాలను తేలికగా సాధించగలరన్నారు. ఆడపిల్లలు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. చదువు వలన కలిగే లాభాలను, ఎందుకోసం చదువుకోవాలి అనే విషయాల పట్ల కలెక్టరు విద్యార్థులను అడిగి వారిలో ఆసక్తి కలిగించారు. 2015 నుండి మిగతా 7లో

సూర్య

25-01-2025 శనివారం

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## – పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : వచ్చే నెల ఫిబ్రవరి 6,7న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసిన బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణన్న ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నా జాతీయ సెమినార్లు కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని బడ్జెట్లో విద్యార్థులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బడ్జెట్‌లో బీసీలకు 2లక్షల కోట్లు కేటాయించాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నాయి. ఈ ప్రభుత్వాలు,దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమాష్టలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్‌చార్జులు 3,000లకు పెంచాలని బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తాం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు బీసీ బిల్లుకు మద్దతు తెలపకపోతే రాష్ట్ర ప్రభుత్వాని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు వేముల అనిల్ కుమార్, శరత్ యాదవ్, వట్టెం మధు, మహేష్, ఎల్లేష, రాజు గౌడ్, భాస్కర్, చంటి ముదిరాజ్, విజయ్ కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్

# రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డా.పగిడాల జలంధర్ రెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని తుర్కయంజల్ శుభం కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ 25 జిల్లాల పాఠశాల ప్రతినిధులు హాజరై నూతన అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, తల్లిదండ్రులకు ఫీజులు అందుబాటులో ఉంచడానికి, బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ హామీ ఇస్తుందని తెలిపారు. నాపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీకీ, వివిధ జిల్లాల అధ్యక్షులకు, పాఠశాల కరెస్పాండెంట్‌లకు ధన్యవాదములు తెలిపారు.




# స్వర్ణ గిరిలో శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : చతుర్దశ భువనాధీశుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను ఘనంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.ప్రతిరోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ వేదమంత్రోచ్చారణలతో, భక్తుల గోవింద నామస్మరణలతో శ్రీ స్వామివారికి భక్తి గీతాలాపనలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో, విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## కె.సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి

భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ కోరారు. శుక్రవారం భువనగిరిలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల (నెంబర్ 2)లో జరిగిన "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా విద్యార్థులకు, దాతలు, ఉపాధ్యాయులు సమకూర్చిన (1) స్కూల్ బ్యాగ్ (2) వైట్ డ్రెస్ (3) టై (4) బెల్ట్, (5) షూలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని, ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. సమాజంలోని "చెడును వినం, చెడును చూడం, చెడును మాట్లాడం" అని, మంచిగా చదువుకుంటాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల విద్యాధికారి పి. నాగవర్ధన్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మేడి భాస్కర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చిన్నగారి స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు శోభారాణి, రామకృష్ణారెడ్డి, భాను, మురళి, సామాజిక కార్యకర్తలు అంజయ్య, వినోద్, వెంకటేష్, బాలేశ్వర్, నాయకులు వడిచెర్ల కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు అనిత, వనిత, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.



# మెంతి గింజలతో జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని చందుపట్ల గ్రామంలో పిఎస్ 37 లో గల 927 శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, మెంతి గింజలతో మొలచిన మొక్కలతో జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలను తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అంగన్‌వాడి టీచర్ భాగ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తరంజన్, సుదర్శన్, రాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఆర్ బాధితులకు బిజెపి అండ



భువనగిరి, మేజర్‌న్యూస్ : ట్రిబుల్ ఆర్ బాధితులకు బిజెపి ఎల్లవేళలా అండగా ఉండి పోరాటం చేస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొని మాట్లాడినారు. ఈ సందర్భంగా ఆశ భాస్కర్ మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ భూ బాధితులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని మాటలు తప్ప మరొకటి లేదని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వంలు రైతులను మోసం చేస్తున్నారని మండి పడ్డారు. రెండు పార్టీలకు నిరుపేద రైతులపై చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డిలు కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఒత్తిడి తెచ్చి కేంద్రానికి లెటర్ పంపించాలని కోరారు. అమాయక రైతులపై కేసులు పెట్టిన దాఖలాలు ఉన్నాయని గుర్తు చేశారు. ట్రిబుల్ ఆర్ బాధితులు చేసే ధర్నాను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెమెంటోల అందజేత

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో ప్రతిభకనబర్చిన స్థానిక సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పి.రాజు అభినందించి మెమెంటో లతో సన్మానించారు. మొదటి సెమిస్టర్ బీఎస్సీ ఎంపీసీఎస్ విభాగంలో బి.శిరీష 9.60, ఎ.భవాని 9.20, బిజెడ్‌సి విభాగంలో ఎండి ముస్కాన్ 9.32, బీకాం విభాగంలో జి సౌజన్య 8.68, పవిత్ర 8.44, మూడవ సెమిస్టర్ ఫలితాల్లో బీఎస్సీ బి జెడ్ సి విభాగంలో ఎం స్వప్న 9.0, జి శిరీష 8.96, ఎంపీసీఎస్ విభాగంలో బి మధు 7.8, బి జెడ్ సి బిజెపి భాగంలో కే శ్రీలత 8.08 5 సెమిస్టర్ ఫలితాలు బిఎస్సి బి జెడ్ సి విభాగంలో సిహెచ్ హారిక 8.92, బి ఉష 8.80, బీకాం విభాగంలో కె స్వాతి 8. 56, కె ఉమా 7.96 గ్రేడ్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎ.నర్సింహా, ఎ.విక్రమ్, అధ్యాపక బృందం కె.రవీందర్ రెడ్డి, కె.యాకయ్య, డి ఇస్తారి, సిహెచ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రుల మాటలు నీటి మూటలే

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శ



కోదాడ, మేజర్‌న్యూస్ : మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తంకుమార్ రెడ్డిలు చేసేది తక్కువ, చెప్పేది ఎక్కువ, వారి మాటలన్నీ నీటి మూటలుగా ఉన్నాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే,టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రుణమాఫీ మీద మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెబుతున్న విధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ జరిగిందో, ఏ గ్రామంలో 100% రుణమాఫీ అయిందో నిరూపించాలని, అందుకు ఏ గ్రామ సభకు రామన్న తాను వస్తానని మల్లయ్య యాదవ్ అన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో లిఫ్టల పేరిట కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారే కానీ ఒక్క లిఫ్టు పూర్తి చేయలేదు అన్నారు. మోతే మండలానికి నీళ్లు ఇస్తామంటున్న మంత్రి రైతన్నల పంట పొలాలకు నీళ్లు కాదు, తాగునీరు ఇవ్వలేకపోతున్నారు అని విమర్శించారు. గతంలో నిర్మించిన లిఫ్టు ఒకటి పని చేయకుండా పోయాయని అన్నారు. ఎస్సార్ ఎస్పి స్టేజ్ -2లో భాగంగా తుంగతుర్తి, సూర్యపేట, కోదాడ తదితర నియోజక వర్గాల్లోని 3,36,630 ఎకరాలకు సాగునీటినీ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ ఆమె ఏమైందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి, పంట పొలాలకు నీళ్లు అందించి, ఆందోళనలో ఉన్న రైతన్నకు దన్నుగా నిలవాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కోదాడ మున్సిపాలిటీని సెంటర్ లైటింగ్ సిస్టంతో అన్ని రంగులతో తీర్చిదిద్దాం అని తెలిపారు. అదే కోదాడ మున్సిపాలిటీలోని పారిశుద్ధ కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. కోదాడ పరిధిలోని బాలాజీనగర్‌లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక వసతులు కల్పించలేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె.నయీమ్, సుంకర అజయ్ కుమార్, తొగర్ రమేష్, ఇమ్రాన్ ఖాన్, వెంకట్, మాజీ జెడ్పిటిసి బట్టు శివాజీ, పలువురు చిలుకూరు మండల నాయకులు, పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుట్టలో గౌతమ్ మోడల్ స్కూల్ నందు ట్రాఫిక్ మీద అవగాహన

## గుట్ట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం యాదగిరిగుట్టలో గౌతమ్ మోడల్ స్కూల్ నందు ట్రాఫిక్ మీద అవగాహన తరగతి స్థానిక యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యలగొండ కృష్ణ నిర్వహించినారు. ఈ అవగాహన తరగతి నందు హెల్మెట్, సీట్ బెల్ట్ వల్ల ఉపయోగాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల, ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్ వల్ల నష్టాలతోపాటుగా ప్రమాదాలు ఏ విధంగా జరుగుతాయో తెలియపరచడం జరిగింది. అదేవిధంగా పాఠశాల విద్యార్థులు రోడ్డు క్రాస్ చేసేటప్పుడు ఎటువంటి నియమాలు పాటించవలెను తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ కానిస్టేబుల్ బిక్షపతి, మహేందర్, కృష్ణ, కాశి, హనుమంతు తోపాటు, గౌతమ్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్ని వార్డు సభలు విజయవంతం



హాలియా, మేజర్‌న్యూస్ : వార్డు 4, వార్డు 8, వార్డు 12లో వార్డు సభలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు గౌరవ సలహాదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు పుర ప్రముఖులు, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ వార్డు అధికారులు, టీమ్ లీడర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అర్హతలు, అవసరమైన పత్రాలు, ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు వివరణాత్మకంగా తెలియజేశారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను, అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

# పోలీస్ ప్రహారాలో గ్రామసభలు

## నిజమైన నిరుపేదలను గుర్తించి పథకాలను ఇవ్వాలి

## బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో నిర్వహిస్తున్న గ్రామసభలు పోలీస్ ప్రహారాలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జరుగుతున్నాయని బీఆర్ఎస్ యాదగిరిగుట్ట అధ్యక్షులు కర్రె వెంకటయ్య పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గత మూడు రోజుల నుంచి గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్రజా పాలన పేరిట నిర్వహిస్తున్న గ్రామ, వార్డు సభలు ఎందు కోసమని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రతి ఒక్క ఉపాధి కూలీకి రూ.12వేలు అందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తయారు చేసి ఇచ్చిన జాబితా కాకుండా నిజమైనా నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా వంటి పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సర కాలం నుంచి ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను తీసుకున్న అధికారులు వాటిలో ఎవరు నిరుపేదలో సమాచారం ఉందని, ఆ దరఖాస్తుల ఆధారంగా అర్హులను నియమించాలన్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులు పల్లీలు, పుట్నాలు కట్టడానికి ఉపయోగించారన్నారు. అసలు గ్రామ సభలు ప్రజల కోసమా, పోలీసుల కోసమా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి రాజ్యాంగంలో అప్రకటిత ఎమర్జెన్సీ ఉందని, పోలీసుల నడుమ ప్రజలు స్వేచ్ఛగా అధికారులను అడగకుండా గ్రామ సభలు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ సభల్లో అధికారులను ప్రజలు నిలదీస్తుంటే కాంగ్రెస్ నాయకులు పారిపోతున్నారన్నారు. ఈ సమావేశంలో గడ్డం చంద్రం, ఆరె శ్రీధర్, కొన్యాల నర్సింహరెడ్డి, రమేష్, శేఖర్, శ్రీధర్, రాజు, కార్తీక్ తదితరులున్నారు.

# సత్యనారాయణ రెడ్డి కుటుంబానికి సంతాపం

మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో కాంగ్రెస్



పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తుమ్మెటి అశోక్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించిన తుమ్మెటి చిన్న సత్యనారాయణ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు. ఇట్టి కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్, మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నేరడవాయి గ్రామంలో దారమ ళ్ళ వెంకన్న (కండక్టర్) కుమారుడు గుండె పోటుతో మరణించిన దారమళ్ళ మధు పార్థివదేహానికి పూలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతె మండల కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు. ఇట్టి కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసి డెంట్ పులి ఇదయ్య గౌడ్, మోతె మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తుడుం నాగేంద్రమ్మ, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కొచర్ల సంజీవ్ రావు, కాంగ్రెస్ ఉర్లుగొండ గ్రామశాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, యలమంచి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటాం

## గుట్ట సీఐ రమేష్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్టలో ఓ మార్వాడి వ్యాపారి వల్ల నష్టపోయిన బాధితులకు తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని యాదగిరిగుట్ట సీఐ రమేష్ తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆ మార్వాడి వ్యాపారి వల్ల నష్టపోయిన బాధితులు తమ తమ రసీదులు చూపించి తమకు ఫిర్యాదు చేస్తే దానిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. కాగా ఇప్పటివరకు ఎంత మంది బాధితులు ఉన్నారు. ఎంత మొత్తంలో నష్టపోయారు. అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా బాధితులు గుండు జ్యోతి, స్వప్న మాట్లాడుతూ తాము కుదువ పెట్టిన బంగారం కంటే చాలా తక్కువ డబ్బులు ఇచ్చారని ఆ డబ్బులను తిరిగి తాము చెల్లించిన తర్వాత తమ బంగారం తమకు ఇస్తామని ఆ వ్యాపారి చెప్పాడన్నారు. కానీ శుక్రవారం నుండి ఆయన ఫోను స్విచ్ ఆఫ్ రావడంతో పాటు దుకాణం కూడా తీయలేదని వాపోయారు. దీంతో తాము పోలీసులకు ఫిర్యాదు చేసి ఆందోళన చేస్తున్నామని తెలిపారు. పోలీసులు ఆ వ్యాపారిపై చర్యలు తీసుకొని తమ బంగారాన్ని తమకు ఇప్పించి తమకు న్యాయం చేయాలని కోరారు.








### డ్రైవర్స్ డే సందర్భంగా

# ఉత్తమ డ్రైవర్లకు సన్మానం



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రమాద రహిత మాసోత్సవాలు జనవరి 1నుండి 31వరకులో భాగంగా శుక్రవారం కోదాడ డిపోలో డ్రైవర్స్ డే సందర్భంగా తమ సర్వీసులో ఎటువంటి ప్రమాదం లేకుండా విధులు నిర్వహించిన ఉత్తమ డ్రైవర్లను డిపో మేనేజర్ డి.శ్రీహర్ష శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీలో డ్రైవర్ల పాత్ర చాలా కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, చందర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** డ్రైవర్స్ డే జాతీయ రోడ్డు మాసోత్సవాలను పురస్కరించుకొని, శు



క్రవారం టిజిఎస్ఆర్‌టిసి యాదగిరిగుట్ట డిపో నందు డ్రైవర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి-భువనగిరి జిల్లా ఏఎంవిఐలు హర్ష వర్ధన్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, యాదగిరిగుట్ట డిపో నందు గత 26 సంవత్సరాలుగా ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా అత్యధిక కాలం ప్రమాద రహిత డ్రైవర్‌లుగా ఉన్నటువంటి, ఎస్.డి.రషీద్, ఎస్.బి.రెడ్డి, ఏ.రమేష్ లను శాలువా, బోకేలతో సన్మానించినారు. ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్ సోదరులు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసి, సరిహద్దులలో నిత్యం పహారా కాస్తూ, దేశానికి సేవ చేస్తున్న సైనికులు ఎలాగో ప్రమాదాలు జరుగకుండా కాపాడే డ్రైవర్ సోదరులు కుడా సైనికుల వలె విధులు నిర్వహించాలని తెలియజేసారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, ముత్యాలు, మనోజ్ కుమార్, జాకబ్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

***నేరేడుచర్ల :*** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ డ్రైవర్ల



దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలో కోదాడ ఆర్టీసీ డిపో డ్రైవర్లు దరిపల్లి సైదులు, ఖాజామియా, ప్రసాద్‌రావు,ధర్మేందర్, రాంబాబులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి షేక్ యూసూఫ్‌లు మాట్లాడుతూ డ్రైవర్లు ఎంతో ఏకాగ్రతతో వాహనాలు నడుపుతూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, సభ్యులు గుండా సత్యనారాయణ,సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాసరావు, చిత్రం విశ్వనాథ్,మూలగుండ్ల వెంకటరెడ్డి,సరికొప్పుల నాగేశ్వరరావు,చిలకరాజు శ్రీను పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు

### - డివిజన్ పంచాయతీ కార్యదర్శి యాదగిరి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ఈ నెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయబోయే నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులనే ఎంపిక చేసి అందించ నున్నట్లు డివిజన్ పంచాయతీ కార్యదర్శి యాదగిరి తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభను ఆయన పరిశీలించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలో ముసాయిదా జాబితాలో అర్హులైన లబ్ధిదారుల పేర్లు లేనట్లయితే మరలా ద రఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడివో లావణ్య,పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కొంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను

# నియోజకవర్గంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### - రాబోయే రోజుల్లో క్లస్టర్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తా

### - స్కూల్‌కి మౌలిక వసతులు కలిపిస్తున్న వెదిరే బ్రదర్స్ సేవలు మరువలేనివి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కొంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను నియోజకవర్గంలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను రూ.3 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వెదిరే పూలమ్మ కళావేదికను వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘా రెడ్డి, రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డిలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మౌళిక వసతుల కల్పనలో సహాయ సాకారాలు అందిస్తున్న వేదిరే బ్రదర్స్ సేవలు మరువలేనివి అన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను గాలికి వదిలేసిందనీ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఒకే ప్రాంగణంలో ఉండేలా మౌలిక సదుపాయాల కల్పనకు క్లస్టర్ స్కూల్ ఏర్పాటు కు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తుందని పేర్కొన్నారు. కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 500 మంది విద్యార్థిని విద్యార్థులను చూడాలని ఆకాక్షించారు. అంత కన్నా ముందు అదనపు గదుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలకు మౌళిక వసతులు కల్పిపిస్తున్న వేదిరే బ్రదర్స్‌ను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘా రెడ్డి,రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, వట్టికోటి శేఖర్, ఘట్టుప్పల్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్, కొంపల్లి మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మొగుదాల శ్యామల, పంచయత్ రాజ్ డిఈఈ నాగేశ్వర రావు, ఏఈ సతీష్ రెడ్డి, గొదల శంకర్ రెడ్డి, జాల మణి, బోయపర్తి లింగయ్య, బోయపర్తి ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప పాల్గొన్నారు.

# గోమాతకు గోపూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహా వేణుగోపాలస్వామి దేవాలయంలో గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు అంజయ్య,హరీష్‌కుమార్,కవిత,నరసింహారావు,కష్ణప్రసాద్,హనుమంతరావు, అర్చకులు హరీష్ చార్యులు,ఆలయఈవో లక్ష్మణ్‌రావు, రాజేందర్‌రెడ్డి, కొత్త ప్రవీణ్‌కుమార్, నాగం శ్రీనివాసరావు రమణ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# లోవోల్టేజీ సమస్యను తీర్చేందుకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

### - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః లోవోల్టేజీ సమస్యను తీర్చేందుకు గ్రామంలో రాష్ట్ర నీటి పారుదల, పౌరసఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో 63 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్ దేశ్ ముఖ్ తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు యరగాని భిక్షంగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నాగయ్య, యరగాని వెంకన్న,చిమట సైదులు,తోట వీరబాబు, బత్తిని వీరబాబు, సోమగాని నాగేశ్వరరావు,పెండెం మట్టపల్లి,బత్తిని గోపయ్య,కట్టెబోయిన గోవిందు, రెబ్బ శ్రీను,గూడెపు వెంకన్న పాల్గొన్నారు.

# కొండోజు వెంకటాచారి చిత్ర పటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు మరియు పిఏసిఏస్ రిటైర్డ్ ఉద్యోగి కొండోజు వెంకటాచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు.స్థానిక పట్టణ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం కొండోజు వెంకటాచారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సైదులు, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అద్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ అన్వర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

చింతలపాలెం, మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని శోభానాద్రిగూడెంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎన్ ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డిలు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహాయ సహకారంతో మండలంలో అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చిలకల శ్రీనివాస్‌రెడ్డి, దేశినేని హైమావతిరామారావు, పంచాయతీరాజ్ ఏఈ గోపి,జామచోక్లానాయక్,జెట్టి నాగిరెడ్డి, శంకరాచారి, గోవిందరెడ్డి, సురేందర్,కార్తీక్, నరసింహా, ప్రభాకర్‌రెడ్డి,నరసింహారావు,సూరంశెట్టి హనుమంతరావు,కన్నా హనుమంతరావు,నేరెళ్ల వెంకయ్య,బొప్పుడి రమేష్,యడవెల్లి కాశయ్య పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అడ్డగూడూర్‌తహసీల్దార్ శేషగిరిరావు అన్నారు. మండలంలోని జానకిపురం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ అర్హత ఉండు జాబితాలో పేరు లెని వారు ఆందోళన చెందవద్దని అన్నారు. జాబితాలొ పేరు లెని వారు ఈ నెల 26వతారికులొపు ఎంపిడివొ కార్యలయంలొ ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభుత్వ అదికారులు,ఇందిరమ్మ కమీటీ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** ఈ నెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా



చేపట్టనున్న రైతుభరోసా,నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి నాలుగు పథకాలకు రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ అస్మనజీర్, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సులువ చంద్రశేఖర్‌లు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 25వ వార్డులో జరిగిన ప్రజాపాలన వార్డు సభలో వారు పాల్గొని మాట్లాడారు.అర్హులైన నిరుపేదలను ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చూస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారి రంగారావు, వార్డు ఆఫీసర్ బొల్లెద్దు అన్నపూర్ణ, ఆర్పీలు తెల్లబోయిన హేమలత, పాలపాటి శారద, బడేటి నిర్మల, కాంగ్రెస్ నాయకులు దగ్గుపాటి రమేష్, మామిడి కాశయ్య, తోట ఉపేందర్, వెన్నం నరసింహారావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

**చండూర్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 6



గ్యారెంటీలు, అందులో భాగంగా చండూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డులలో సభలు ఏర్పాటు చేసి ఎంపికైన వారి పేర్లను తెలియజేస్తూ, రాని లబ్ధిదారులు ఎవరైనా ఉన్నచో వారిని అప్లై చేసుకోమని తెలుపుతూ వార్డు సభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సభలకు వచ్చిన ప్రతిపక్షాల పార్టీ సభ్యులు అల్లరి చేయడానికి ప్రయత్నిస్తున్న అల్లరిమూకలకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. గత పది సంవత్సరాల అధికారంలో ఉండి ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు లేదా ఒక్క ఇల్లు కూడ ఇవ్వని ఈ ప్రతిపక్ష పార్టీ సభ్యులు ప్రశ్నించే అర్హత కోల్పోయారన్నారు. అదేవిధంగా పట్టణాల్లో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా నాసిరకంగా కట్టి కాంట్రాక్టర్ లను మాత్రమే బతికించారని, కాబట్టి గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి నిరుపేదను గుర్తించి విడుదలవారీగా వారికి లబ్ధిని చేకూరుస్తామని, ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అదేవిధంగా ఎలాంటి దళారి మాటలను నమ్మొద్దన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానంటూ చేయని పరిస్థితని, మన ప్రభుత్వం వచ్చాక పథకాల్లో భాగంగా 2 లక్షల రుణమాఫీ చేయడం, ఉచిత మహిళలకు బస్సు ప్రయాణం ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రతి ఒక్క గ్యారెంటీని అమలు చేసుకుంటూ వెళ్తుంటే ప్రతిపక్షాలకు అభివృద్ధిని చూసి తట్టుకోలేక రాద్ధాంతం చేయడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. గత పది సంవత్సరాల పరిపాలన విసుగొచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేసి అధికారాన్ని కట్టబెట్టారని, వారికి ఐదు సంవత్సరాలు ఓపిక పట్టే సహనం లేక సహనం కోల్పోయి వ్యవహరిస్తూన్నారు, వారికి ప్రజలే మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటిసుజాత వెంకటేష్ యాదవ్, నల్లగొండ ట్రస్మా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,కల్మికొండ పారిజాత జనార్దన్, నల్లగంటి మల్లేశ్,రామ్మూర్తి,భూతరాజు వేణు,ముజ్జు,పున్న ధర్మేందేర్, ఐతరాజు మల్లేశ్, బీమనపల్లి శేఖర్,సంకోజు బ్రాహ్మం, భూతరాజు దశరథ, గండూరి జనార్ధన్, కల్లెట్ల మారయ్య,ఖాళీళ్, జావిద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** ప్రజా పాలనలో భాగంగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో శు



క్రవారం పదోవ వార్డు సభలు ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పదవ వార్డులో ఏర్పాటు చేసినటువంటి ప్రజాపాలన వార్డు సభలను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హెమెందర్ గౌడ్ మాట్లాడుతూ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సారథ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చెందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. 1) రైతు భరోసా, 2) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 3) రేషన్ కార్డులు, 4) ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారుల ఎంపిక మరియు పారదర్శకత ప్రాధాన్యతనిస్తూ తేదీ:- 21-01-2025, నుండి 24-01-2025, వార్డు సభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది. కావున అధికారులు, కాంగ్రెస్ పార్టీ లీడర్లందరూ,గ్రామ పెద్దలు, సమన్వయం చేసుకుంటూ వార్డు సభలను విజయవంతం చేయగలరు. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్, అధికారులు అందరు కూడా వార్డు సభలను దగ్గర ఉండి నడిపించాలి.ప్రజల ఎవ్వరు కూడా అపోహలను,ప్రతిపక్ష పార్టీ లు చేసే అసత్యాలను నమ్మవద్దు,లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా వార్డు సభల ద్వారా అప్లికేషన్ చేసుకోవచ్చు ఎవ్వరు అధైర్య పడొద్దు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనే విషయాన్ని అందరికీ తెలియాలి. మన రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను మర్చి పోవద్దు అని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, పదవ వార్డ్ కౌన్సిలర్ ఆవుల మమత సాయి, ముకేర్ల మల్లేష్ యాదవ్, బంధారపు బిక్షపతి, కాటబత్తిని ఆంజనేయులు, అరుణ్, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్‌లు ఝాన్సీ రాణి, ఏ.మాధవరెడ్డి, శ్రీనివాస్, కవిత, నరసింహ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకానికి



అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూర్యాపేట పట్టణ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, 36వ వార్డు కౌన్సిలర్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ అన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలతో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఏర్పాటు చేసిన 36వ వార్డు సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. అధికారులు ఉద్యమ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లను సభలో చదివి వినిపించారని అందులో పేర్లు రానివారు మరల దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వంపై ఉందన్నారు. నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను వర్తింపజేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, వార్డు అధికారులు సంతోష్‌రెడ్డి, జీవన్, మల్లేష్, నాయకులు మోత్కూరి సందీప్, రాచకొండ కృష్ణ తదితరులు ఉన్నారు.

**చివ్వెంల :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తహశీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని మొగ్గయ్యగూడెం, పిల్లలజెగ్గుతండ, సేవాలాల్ తండ, జగనాతండ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ళు, రైతుబరోసా, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, రేషన్‌కార్డుల జాబితాలో పేరులేని వారు ఆయా గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు పథకాలపై ఎలాంటి అపోహలున్న



తక్షణమే అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఇక్కడకు రాలేకపోయిన వారు ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలనుకునేవారు మండల కేంద్రంలో ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులు అందజేయవచ్చుని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ దయాకర్, ఏఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు అంజయ్య, గ్రీష్మ, పవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వర్‌రావు, నాగు నాయక్, రాంచందర్, అనిల్, శ్రీను, దీపు, రఘు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని



తహశీల్దార్ లాలు నాయక్ అన్నారు. మండలంలో 29 గ్రామ పంచాయితీలలో జరిగిన గ్రామసభలలో నాలుగు పథకాలకు మొత్తం 2933 దరఖాస్తులు అందాయని తెలిపారు. నాగులపాటి అన్నారంలో తహశీల్దార్ లాలునాయక్, అనాజీపురంలో ఎంపిడిఓ జగ్జనాల వెంకటేశ్వరరావు గ్రామ సభలలో మాట్లాడుతూ అధికారులు చదివిన జాబితాలో పేర్లు లేని వారు నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ప్రభుత్వం అందజేస్తుందని అర్హులైన పేదలకు అందజేసే పథకాలకు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రైతుబరోసా, ఆత్మీయబరోసా, రేషన్‌కార్డులకు అర్హులైన పేదలను గుర్తించ డానికి ఈ గ్రామసభలు ఏర్పాటు చేశారని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అనిల్ కుమార్, ఎంపిఓ సంజీవయ్య, ఏపిఎం అజయ్ నాయక్, డాక్టర్ వెంకన్న, పి రాంబాబు, డాక్టర్ వై కిరణ్, నకిరేకంటి రవి, ఏపిఓ రవి, రంజిత్‌రెడ్డి, ఉన్నిసా, ఏకస్వామి, ఏఈఓలు సంధ్య, త్రివేణి, మురళీ, రాకేష్, శ్రావణి, పంచాయితీ కార్యదర్శులు సతీష్ కుమార్, అనిల్‌కుమార్, రమేష్, శివకుమార్, విద్యాసాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బందోబస్తు ఏర్పాటు చేశారు.

**సూర్యాపేట టౌన్ :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకే ప్రభుత్వం వార్డు సభలను ఏర్పాటు చేసిందని మున్సిపల్ ఈఈ కిరణ్ అన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే క్రమంలో 45వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ చేసేందుకే ఈ వార్డు సభలను నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం అధికారులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను చదివి వినిపిస్తున్నారని అందులో పేర్లు రానివారు మరల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకుంటే అధికారులు సర్వే నిర్వహించి నిష్పక్షపాతంగా అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించేందుకు కృషి చేస్తారని తెలిపారు. అనర్హులకు పథకాలు అందిస్తే తాను ఊరుకోనని ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి వెంకటరెడ్డి, గార్లపాటి సాత్విక్ రెడ్డి, కొండపల్లి లక్ష్మారెడ్డి, ఇందిరమ్మ కమిటి సభ్యులు సాయినేత, పెద్దిరెడ్డి కిషన్, వార్డు అధికారి ఉపేంద్రాచారి, వార్డు నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థినులు విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే.సురేష్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాదికార్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యా హక్కు చట్టంతో పాటు తమ రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. అనంతరం ఆయన పలు చట్టాల పై వివరించారు. విద్యార్థులు చట్టాలు, న్యాయ సూత్రాల తెలుసుకొని భవిష్యత్తు లో మంచి పౌరులుగా తయారుకావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఏపీపీ సిలివేరు వెంకటేశ్వర్లు, టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కళాకారులకు క్రీడల పోటీలు

### ముఖ్యఅతిథిగా హాజరై

### విజేతలకు సంతోష్ యాదవ్ బహుమానాలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యరగండ్లపల్లిలో మంతన్ గౌరెల్లి, మొండి గౌరెల్లి, యరగండ్లపల్లి గ్రామాలకు చెందిన డప్పు కళాకారులకు అరుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్- హస్తినాపురం వారి ఆధ్వర్యంలో మేనేజింగ్ డైరెక్టర్ బట్టు శ్రీనివాస్ యాదవ్ సహకారంతో క్రికెట్ పోటీలను నిర్వహించారు. గురువారం పోటీలలో మొదటి బహుమతి గెలుపొందిన తాంధ్ర అంబేద్కర్ టీమ్ (మొండి గౌరెల్లి), ద్వితీయ బహుమతి గెలుపొందిన అందుగుల శ్రీనివాస్ టీమ్ (యరగండ్లపల్లి), తృతీయ బహుమతి గెలుపొందిన కాటిక శంకర్ టీమ్ (మంతన్ గౌరెల్లి)లకు సంతోష్ యాదవ్ బహుమతులను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు యువకులు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు, విద్యార్థులకు తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ మాస్టర్లు తాంధ్ర అంబేద్కర్, అందుగుల శ్రీనివాస్, కాటిక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజల పక్షాన పోరాడాలి

### – మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజల పక్షాన పోరాడాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వివిధ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్స్ సభ్యులు కలసి ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని అంజన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డితో కలసి లాంఛనంగా ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీయ డంలో జర్నలిస్టులు ముందుండాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కడారు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సంద్ర శివ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ బండ కవిత, ఎంపిడివో సరోజ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి, కెవికె ఇంచార్జి నరేష్, ఏఈ గన్న సాయికృష్ణ, ఏపివో సురేష్, మాజీ ఎంపిపి కటకం రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణానాయక్, సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు షేక్ యాకూబ్, పోకల వెంకటేశ్వర్లు, బిజెపి మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షులు కీసర నాగయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జిలకర్ర రామస్వామి, ఎంపిటిసిలు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, పరమేష్, సందీప్, చాంద్‌మియా, గ్రేట ర్ వాసవిక్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్, మాజీ సర్పంచ్ కీతా రామారావు, రాపోలు నవీన్‌కుమార్, బాదె నరసయ్య, త్రిపురం సుధాకర్‌రెడ్డి, గుండు రామాంజీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్లు ప్రింటర్ల బహుకరణ

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ః స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి గతంలో నల్లగొండ ఎంపిగా పనిచేసిన సమయంలో విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఎంపి నిధులు రూ.5లక్షలతో కళాశాలకు 7 కంప్యూటర్లు, మూడు ప్రింటర్లు బహుకరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సోమపంగు రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బంగారు మయం కావడం కోసం నేటి పోటీ ప్రపంచంలో ఆన్‌లైన్ విధానం చాలా దోహదం చేస్తుందని, అందుకోసం ప్రతి విద్యార్థికి కంప్యూటర్ల మీద అవగాహన ఉండాలన్నారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థులు కంప్యూటర్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచిపేరు తీసుకరావాలని కోరారు. కళాశాలకు కంప్యూటర్లు, ప్రింటర్లకు సహకారం అందించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామకమిటీల ఎన్నిక

చింతలపాలెం, మేజర్‌న్యూస్ : మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ బలోపేతం కోసం ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కణితి ప్రశాంత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చింత్రియాల, రేబల్లె గ్రామాలలో ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. చింత్రియాల ఎంఆర్‌పిఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా చడపంగు మాణిక్యరావు, ప్రధాన కార్యదర్శిగా చడపంగు అబ్రహం, అధికార ప్రతినిధిగా చడపంగు నాగేశ్వరరావు, కోశాధికారిగా చడపంగు లక్ష్మయ్య, గౌరవ సలహాదారులుగా దేపంగు ఏసుదానం మాదిగలను ఎన్నుకోవడం జరిగింది. రేబల్లె ఎంఆర్‌పిఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా బంగారాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చడపంగు గోవిందు, ఉపాధ్యక్షులుగా ఏలేటి వెంకటేశ్వర్లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు చింత్రియాల బాలచంద్రుడు, జిల్లా ఉపాధ్యక్షుడు దేవపంగు అరుణ్, నియోజకవర్గ ఇంచార్జి బచ్చలకూరి ప్రసాద్, మండల కార్యదర్శి బుర్రి వినోద్‌కుమార్, చిన్నపంగు రాజు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నూతన చేరికలు

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కమిటి పిలుపు మేరకు సూర్యాపేట పట్టణ కమిటి నూతన సభ్యత్వాల చేరికల కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా శుక్రవారం పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్త సభ్యులైన దేశగాని హేమలత, రెడిమల్ల శ్రీనివాస్‌లను సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, పట్టణ సీనియర్ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, సిపిఐ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ పార్టీ 1925లో ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ పార్టీ దున్నేవాడికి భూమి అనే అంశాన్ని దేశ ఏజెండాలోకి తెచ్చిందని గుర్తు చేశారు. అనేక ప్రజా అనుకూల చట్టాలను తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషించిందన్నారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరటం హర్షనీయమని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకే గ్రామసభలు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః అర్హులైన పేద ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బండ కవిత అన్నారు. శుక్రవారం మండలంలోని శీత్లాతండా గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డులు, ఇందిర మ్మ ఇండ్ల వంటి పథకాల కోసం అర్హులైన పేదలంతా జాబితాలో పేరు లేనివారు మరలా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జాబితాలో పేర్లు ఉన్నవారిలో అర్హులను గుర్తించి ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ముసాయిదా జాబితా లిస్టును చదివి వినిపించారు. నాలుగు పథకాలకు దరఖాస్తులు నిరంతర ప్రక్రియని అట్టి దరఖాస్తులను గ్రామపంచాయతీలో ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం : డీఎస్పీ రవి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : జర్నలిస్టులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సూర్యాపేట డిఎస్పీ జి రవి అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక సీతారాంపురంలోని ఎంఏఎం పాఠశాలలో 9, 10తరగతులకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎలాంటి వేతనాలు లేనప్పటికి ప్రజాసేవ చేస్తున్న జర్నలిస్టులు సమాజానికి ఆదర్శంగా నిలబడతారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన కమిటి సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తాము చదువుకునే సమయంలో ఎంతో పేద స్థితిలో ఉండి కూడా కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చామని ప్రస్తుతం ఇంత మంచి సౌకర్యాలతో విద్యను అభ్యసిస్తున్న మీరు అదృష్టవంతులన్నారు. మీరు కూడా చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో 10 కి 10 మార్కులు సాధించిన వారికి ప్రత్యేకంగా బహుమతులను తనవంతుగా అందజేస్తానన్నారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమానికి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధులలో ఎంతో ఒత్తిడిగా ఉన్నా ముఖ్య అతిథిగా డిఎస్పీ కార్యక్రమానికి రావడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య, ఉపాధ్యాయులు, అసోసియేషన్ నాయకులు దూపాటి శ్యాంబాబు, లింగంపల్లి నాగబాబు, మహ్మద్ గౌసుద్దీన్, దుర్గం బాలు, గట్టిగుండ్ల రాము, చిలుకల చిరంజీవి, మామిడి రవి, దేశగాని వెంకట్‌గౌడ్, తాప్సి అనిల్‌కుమార్, పడిశాల నాగయ్య, యాతాకుల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు.

### మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి

# బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణ మద్దతు

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : మాదిగల హక్కుల కొరకు మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటానికి బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ మద్దతును కొనసాగిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయ నాయుడు ప్రకటించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ధర్మబిక్షం భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల తరబడి మాదిగలు అణిచివేతలకు, అన్యాయాలకు గురవుతున్నారని గుర్తించిన సంఘం బీసీ హక్కుల సాధన సమితి అని, మాదిగలకు రిజర్వేషన్లు కల్పించాలని సాక్ష్యాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అట్టి తీర్పును తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం కోసం తెలంగాణ అసెంబ్లీలో చట్టం చేయాలన్నారు. ఇది మాదిగ జాతి హక్కు అని, అట్టి హక్కులు హరించి వేసే హక్కు ఎవరికి లేదని అన్నారు. మాదిగ జాతి హక్కులను కూడా భవిష్యత్తు కూడా హరించి వేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, ఇది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలు కూడా తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఎవరో ఒక కులం వారు వ్యతిరేకించడంతో ప్రభుత్వం వెనకడుగు వేయరాదని ఆయన హితవుపలికారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం చేస్తున్న మూడు దశాబ్ధాల పోరాటంలో సిపిఐ పార్టీతో పాటు బీసీ హక్కుల సాధన సమితి కూడా వారి వెంట ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ప్రయాణం చేస్తుందని వివరించారు. ఈ సమావేశంలో సమితి జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రాము ఉన్నారు.

# రసాభాసగా మారిన గ్రామసభలు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు, మాదాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసభసగా మారింది. అర్హులకు కాకుండా అనర్హులకు జాబితాలో పేర్లు రాశారని, అధికారులపై గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయకుండా భూమిలేని ప్రతి కుటుంబానికి పథకాన్ని వర్తింపజేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో, కుల సర్వేలో అనేకమార్లు దరఖాస్తు చేసుకున్న కానీ దరఖాస్తులకే పరిమితమైతుంది కానీ పథకాలు రావడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న తమ పేరు లిస్టులో లేదని గ్రామస్తులు మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేశారు. కానీ తమ పేరు లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు దరఖాస్తు చేసుకోండి పరిశీలన చేసి ఇస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు తిరిగి దరఖాస్తులు చేసుకున్నారు. వాసాలమర్రి, గంధ మల్ల, ములకలపల్లి, రుస్తాపూర్, పల్లె పహాడ్, మోతీరామ్ తండా గ్రామాల్లో గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయి. నాలుగు రోజులపాటు జరిగిన గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, రెవిన్యూ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** ప్రజా పాలనలోని భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని





గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభకు ఎమ్మెల్యే మందుల సామిల్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. దరఖాస్తు దారుల లిస్టులో పేర్లు చదివిన తర్వాతనే ఎమ్మెల్యే మాట్లాడాలని కొంతమంది, లిస్టులలో తమ పేర్లు లేవు అని మరికొంతమంది వ్యక్తులు రభస చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఏమి కావాలనే దానిమీద పది సంవత్సరాలు గత ప్రభుత్వము ఏమి పట్టించుకోలేదని ఇలాంటి మీటింగ్‌లు కూడా పెట్టే ప్రజాభిప్రాయ సేకరణ చేయలేదని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు అనే ఈ నాలుగు పథకాలు లబ్ధి పొందే విధంగా ఈ గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. ఇప్పుడు చదివే పేర్లు దరఖాస్తు ఇచ్చిన వారి పేర్లు మాత్రమే నని లబ్ధి పొందిన వారి లిస్టు ఫైనల్ గా నిర్ణయించడం జరగబోతుందని దీనిలో కూడా అర్హత ఉండి పేర్లు రానివారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపినారు. ఎమ్మెల్యే వెళుతున్న సమయంలో కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ, జై తెలంగాణ అంటూ, సంకినేని వెంకన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడం జరిగింది. చివర్లో పోలీసులు ఈ గొడవలను అదుపు చేసినారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎమ్మార్వో దయానంద, ఎంపీడీవో శేష్ కుమార్, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఏవో బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

***రాజపేట :*** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 తేదీ నుంచి అమలు చేయబోయే 4



పథకాల కోసం అర్హులను ఎంపిక చేసేందుకు నిర్వహిస్తున్న గ్రామసభలు రసాభాసగా మారాయి. శుక్రవారం రాజపేట గ్రామపంచాయతీ వద్ద నిర్వహించిన గ్రామసభలో గందరగోళం నెలకొంది. అర్హుల ప్రాథమిక జాబితా తప్పుల తడకగా ఉందని, అధికారులను నిలదీశారు. ఇదే సమయంలో పేర్లు రాని వారు గ్రామ సభలో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీనిపై బీఆర్ఎస్ నాయకులు స్పందించి.2023లో నిర్వహించిన ప్రజా పాలన,2024 నిర్వహించిన కులగణానలోనూ ప్రజలు ఇల్లు లేదని, రేషన్ కార్డు లేదని వెల్లడించారని అయినా మళ్లీ దరఖాస్తు చేసుకోవడం ఏంటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల పేర్లు ఎప్పుడూ ఖరారు చేస్తారంటూ. ప్రజలు అధికారులను ప్రశ్నించారు దీనిపై అధికారులు సమాధానం చెప్పలేక ఇబ్బంది పడ్డారు. 6 గ్యారంటీ హామీలపై బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ నాయకుల మధ్య మాటలు యుద్ధం జరిగింది. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితి ని అదుపులోకి తెచ్చారు. ఫలితంగా 26న అమలు చేయబోయే పథకాల్లో అర్హుల జాబితాలో తమకు అవకాశం ఉంటుందో, ఉండదో అని గ్రామ సభలో మళ్లీ దరఖాస్తు చేసుకుని వాపోతున్నారు. ప్రాథమిక జాబితాలో అనార్హుల పేర్లే అధికంగా వస్తున్నాయని,తమ పేర్లు ఎందుకు రావడంలేదని స్థానిక అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు నిరసన సెగ తగులుతోంది. శుక్రవారంతో గ్రామసభలు ముగిశాయి.

## దశ దిన కర్మకు హాజరై నివాళులర్పించిన పలువురు ప్రముఖులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎలగలగూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాతృమూర్తి నెల్లికంటి పార్వతమ్మ మృతి చెందారు. శుక్రవారం దశదినకర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై పార్వతమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఉజ్జినీ యాదిగిరి రావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వట్టి కోటి శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మేకల ప్రదీప్ రెడ్డి,బొల్లం వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు చదువుకుంటే ఏదైనా సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభమైన జాతీయ బాలికా దినోత్సవం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో మహిళలకు, విద్యార్థినులకు వచ్చే మార్చి 8వ తేదీ వరకు భ్రూణ హత్యలను నివారించడం, బాలికా విద్యను పోత్సహించడం, మహిళా సాధికారత దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారతను పోత్సహించడం దీని లక్ష్యాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిలలను చదివించడంలో అశ్రద్ధ వహించకుండా వారికి ఏ రంగంలో ఇష్టముంటే వాటిలో ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవా అధారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రుల పెంపకంలో అమ్మాయిల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా అన్ని రంగాలలో సమానంగా పోత్సహించాలని అన్నారు. ఆడపిల్లలకు ఆస్తి హక్కు చట్టాలు పటిష్టంగా ఉన్నాయని, తల్లిదండులు తమ ఆస్తిలో పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపవద్దని అన్నారు. ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, చదువు ద్వారానే సాధికారత సాధ్యమని అన్నారు. ఆడపిల్లలు అని రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి కృష్ణవేణి, జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ మోహన్ రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వెంకన్న, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి సరిత, సిడిపివోలు సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

### చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి



మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో సంక్షేమ పథకాల అమలులో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభకు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి, మండల వ్యవసాయధికారి ఏస్.పద్మజ ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి పంపిన ప్రభుత్వ సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు నివేదికలను అధికారులు లబ్దిదారులకు చదివి వినిపించుచుండగా కొంత మంది అభ్యంతరాలు వ్యక్తం చేశారు.నూతన రేషన్ కార్డులులో చాలా కాలం నుంచి దరఖాస్తు చేసిన రాలేదని తెలుపగా ఎవరు కూడా ఆందోళన చెద్దవద్దనీ రేషన్ కార్డుకు నిరంతర పక్రియ అని ఆమె వారికి నచ్చ చెప్పారు. దీంతో లబ్దిదారులు సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్, ఏపీఓ ఇండ్ల నాగరాజు, మాజీ సర్పంచ్‌లు జాల వెంకటేశ్వర్లు, బోయపర్థి లింగయ్య,గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామి, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ పారిజాత, ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప, గ్రామ పంచాయతీ సిబ్బంది జీడిమడ్ల దశరథ తది తరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు

### భాజపా పట్టణ ఉపాధ్యక్షులు కటికం నరేష్



చండూర్, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన పేరుతో రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయని దానికి ప్రజా పాలన ఎందుకు 10వ వార్డులో పేదలను గుర్తించకుండా అప్లయ్ చేసుకున్న దరఖాస్తు పత్రాలు చదివే దానికి ప్రజా పాలన అని పేరు పెట్టి మరి మీటింగ్ ఏర్పాటు చేయడం ఎందుకు అని అని ప్రజా పాలన పేరు పెట్టీ ప్రజా ధనుని వృధా చేయడం సరి కాదు ఉంటూనే ప్రజా పాలన కు వచ్చిన దరఖాస్తుల్లో మహిళా లు వృద్ధులు రోజువారి కూలీ చేసుకునేవాళ్లు రోజువారి కూలీ కి పోకుండా ఇల్లు వస్తాయని ఆశతో ప్రజాపాలన మీటింగ్ పిలిచి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే తప్ప వారికి ఉపయోగపడేది ఏమి లేదని ఎద్దేవ చేశారు.

# పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి

## – రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగి పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ డైరీని ఆవిష్కరించి మాట్లాడారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు ఎంతో గౌరవరం ఉందని దాని కాపాడుకోవాలన్నారు.దేశంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ అతిపెద్ద సంస్థగా పనిచేస్తుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు నిరంతరం కృషి చేయడం గర్వ కారణమన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన హామీలను కూడా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుక వెళ్లేందుకు పత్రికలు సహకరించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను పార దర్శకంగా అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్ధంలేదన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు బసవోజు శ్రీనివాసచారి, నరేందర్,ఆర్‌పి గౌడ్, దేవరం వెంకటరెడ్డి, ఇందిరాల రామకృష్ణ, కొమరాజు అంజయ్య, శేషంరాజు, శ్రీనివాస్, షేక్ జాని,ఇట్టిమళ్ల రామకృష్ణ, నాగుల్‌మీరా పాల్గొన్నారు.



# నల్లగొండ డిపిఆర్‌ఓకు పితృ వియోగం

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : సహాయ సంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి యు.వెంకటేశ్వర్లుకు పితృ వియోగం జరిగింది. యు. సవరన్న మహబూబ్‌గర్‌లో శుక్రవారం ఉదయం ఐదు గంటలకు పరమపదించారు. అంత్యక్రియలు డి.పి.ఆర్.ఓ సొంత గ్రామమైన కొత్త దేవరపల్లి, ఇటికాల మండలం, జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించనున్నట్లు సమాచారం.

# ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.

# ఇనోతో బిఆర్ఎస్ కడుపుమంట తీర్చుకోండి : ఎంపీ

మోత్కూర్, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ దేశంలో ఏ రాష్ట్రం తేని విధంగా తెలంగాణకు అత్యధిక పెట్టుబడులతో పాటు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ నాయకులు కడుపు మంటతో ఉన్నారని ఇనోతో వారి కడుపు మంట తీర్చుకోవాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మోత్కూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మందుల సామేలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి బృందం దావూస్ పర్యటన గురించి బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలపై కౌంటర్ ఇచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భారత్‌లో ఏ రాష్ట్రం తేని విదంగా మన తెలంగాణకు అత్యధిక పెట్టుబడులు తెచ్చారన్నారు. గత సీఎంకి దావుస్ తెలువదని, సెక్రటరియేట్ తెలువదని, ఫామ్ హౌస్ మాత్రమే తెలుసని అన్నారు. గత పాలకులు 9 సంవత్సరాలలో 25750 వేల కోట్లు తెచ్చారని, సీఎం రేవంత్ రెడ్డి ఒక్క సంవత్సరంలోనే 1,78 వేల 950 కోట్లు రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చారని అన్నారు. సుమారుగా 50 వేల మందికి పైగా ఉపాధి పొందుతారన్నారు. బిఆర్ఎస్ నాయకులు అత్యుత్సాహం, కడుపు మంట తో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారని అన్నారు.రాష్టానికి 178950 వేల కోట్లు పెట్టుబడులు తెస్తే ఓర్వలేక మాట్లాడుతున్నారని, పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన కంపెనీలు చిన్న సన్నాకంపెనీ లు కాదని మల్టీనేషన్ కార్పొరేట్ సంస్థలని తెలిపారు. బిఆర్ఎస్ లాగా పెట్టుబడుల కోసం వెళ్తున్న మంటూ గేట్ కాడ నలుగురుతో ఫోటోలు దిగి వచ్చినట్లు



కాదన్నారు. కేటిఆర్‌కి కుర్చీ మీదే ధ్యాస ఉందని, ఆ కడుపు మంటతో ప్రజలని తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కడుపు మండితే కేటీఆర్ వారి కుటుంబ సభ్యులు ఇనో త్రాగండని మీ అందరికి కోరియర్ పంపిస్తా అని చల్లగా తాగండని ఏద్దేవా చేశారు. తమ ప్రభుత్వం చేసే కార్యక్రమంలో తప్పులు ఉంటే గుర్తు చేయండి కాని, కుర్చీ మీద కోపంతో మీ విషాన్ని మా మీద చిమ్మొద్దన్నారు.తెలంగాణను గ్లోబల్ సిటీ చేస్తా అని చేపిన మీరు ఇప్పుడు ఈ విదంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. చిల్లర మల్లారా వేషాలు వేయకండని, ప్రజలకు వాస్తవాలు చెప్పండని తప్పుతోవా పట్టించకండని కోరారు. ఈ సమావే శంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పి.వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సోమిరెడ్డి, రామచంద్ర గౌడ్, అవిలిమల్లు, వెంకటయ్య, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

# టైగర్ జీవ రచించిన బాలానందం వచన కవితలు సంపుటిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

దేవరకొండ, మేజర్‌న్యూస్ :దేవరకొండ పట్టణంలోని గ్రంథాలయంలో తెస్సా ప్రచురణాలు బాలానందం వచన కవిత పుస్తకావిష్కరణకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బాలునాయక్ పాల్గొని బాలానందం పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ బాలానందం వచన కవిత సంపుటిని రచించిన కవి సలికినేని టైగర్ జీవా ఇద్ధపల్లి మాజీ ఎంపీటీసీ స్వర్గీయ పిల్లి వెంకటయ్య యాదవ్ కి ప్రేమానురాగాలతో ఈ కవిత సంపుటిని అంకితం చేయడం హర్షించదగ్గ విషయం సలికినేని టైగర్ జీవా వృత్తి రీత్యా ఆర్టిస్ట్ గా పని చేస్తూ కవిగా ప్రదమ ముద్రితం నానీల కెరటాలు పుస్తకం 2015, రెండవసారి బాలానందం 2024 ముద్రితం అవార్డులో దళిత రత్న అవార్డు 2023 హైదరాబాదులో సాహిత్య రత్న నేషనల్ అవార్డు 2024లో ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా కేంద్రంలో తీసుకున్నారని కవిగా మరిన్ని పుస్తకాలను రచించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని టైగర్ జీవ ఆదర్శంగా తీసుకొని యువత ఎంచుకున్న ఏ రంగమైనా పట్టుదలతో విజయపతాకంతో నడవాలని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని కొనియాడారు టైగర్ జీవా మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని కవితలు సమాజానికి అందుబాటులోకి తీసుకొచ్చి యువత మంచి మార్గంలో నడిచే విధంగా నా వంతుగా ప్రయత్నం చేస్తానని అన్నారు అనంతరం సలికినేని టైగర్ జీవను ఎమ్మెల్యే బాలు నాయక్ శాల్వాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిరాజ్ ఖాన్, మాజీ చైర్మెన్ వడ్త్యా దేవేందర్ నాయక్, మాజీ కౌన్సిలర్ ఎండి యూనూస్ ,మాజీ కౌన్సిలర్ పొట్ట సుగుణయ్య, తెస్సా వ్యవస్థాపక అధ్యక్షులులి పార్చవాసు దేవరావు, సభాధ్యక్షులు ఎండి రంజాన్ బేగ్, సభ్యులు ఉడుత సలేశ్వర్ యాదవ్, బిక్కుమల్ల లక్ష్మీనారా యణ, అడపాల శేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతపల్లి





శ్రీనివాస్ గౌడ్, చొల్లేటి భాస్కరాచారి, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయినీ చంద్రమౌళి, నేతాల వెంకటేష్ యాదవ్, దళిత సంఘాల నాయకులు నల్ల వెంకటయ్య, కంబాలపల్లి వెంకటయ్య, పండ్ల శ్రీను, మాతంగి శ్రీను, ఎర్ర ఆంజనేయులు, గడ్డం శ్రీరాముల, సలికినేని సాలయ్య, సుక్క ముత్తయ్య, ఎర్ర కృష్ణ జాంబవ్ ,కొమ్ము రాజశేఖర్, జంతుక విష్ణు, ఎర్ర యాదయ్య పాల్గొన్నారు.

# సుధాకర్‌రెడ్డి మృతి బాధాకరం

హుజూర్‌నగర్ రూరల్,మేజర్‌న్యూస్‌ః పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి మేనల్లుడు దేవరం సుధాకర్‌రెడ్డి మృతి బాధాకరమని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు.శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన సుధాకర్‌రెడ్డి మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళుల ర్పించిన కార్యక్రమంలో ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ రావు,మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ యాదవ్, మేళ్లచెర్వు ముక్కంటి,యడవెల్లి వీరబాబు, కోలపూడి యోహాన్,కౌన్సిలర్ ఫణిరాంరెడ్డి,దుగ్గి బ్రహ్మం,దేవరం అనితప్రభాకర్‌రెడ్డి,కంచర్ల మధు సూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



# అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అమలు

## – చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మండల పరిధిలోని దేవలమ్మ నాగారంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వై.నితీష్ అర్హుల జాబిత చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి చౌటుప్పల్ ఎంపీడీవో బి సందీప్ కుమార్ లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్య మైన భూములను గుర్తించి రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లగురించి అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలోఅగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి, బత్తుల శ్రీహరి,కంది భూపాల్ రెడ్డి, ఎర్రగుంట వెంకటేశం వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 12వ వార్డులో ప్రజాపాలన గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి పి లింగయ్య అర్హుల జాబిత చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి అర్హునికి సంక్షేమ ఫలం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తాడూరు శిరీష పరమేష్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, బొబ్బిళ్ళ సంధ్య తదితర నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపల్ లోని 18 వ వార్డులో ప్రజా పాలన గ్రామసభకు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాలో వివిధ పథకాల కింద రాని పేర్లు రాణి అర్హులు మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులు పై విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, ప్రత్యేక అధికారి సిహెచ్ దీప, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు నరసింహ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

# పంతంగి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన గ్రామసభ చౌటుప్పల మండలం పరిధిలోని పంతంగి గ్రామం గ్రామపంచాయతీ ఆవరణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు ప్రత్యేక అధికారిగా చౌటుప్పల మండల తహశీల్దార్ ఎస్ హరికృష్ణ అర్హులైన లబ్ధిదారుల జాబితా చదివి ప్రజలకు వినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, లబ్ధిదారులందరికీ న్యాయం చేకూరుతుందని తెలియజేశారు. జాబితా లో రాని పేర్లను తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు నాలుగు కౌంటర్లలో తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, మాజీ ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ, పంచాయతీ కార్యదర్శి చింతపల్లి శ్రీకాంత్, ఆర్ ఐ సుధాకర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ బోయ రామచందర్, పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగాప్రత్యేక అధికారి ఎం శ్రీధర్ రెడ్డి లబ్ధిదారుల జాబిత చదివి వినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాబితాలో రాని పేర్లను తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీఓ అంజిరెడ్డి నాయకులు బక్క శ్రీనాథ్, గుడ్డేటి యాదయ్య, పెద్దగోని రమేష్ గౌడ్ తదితర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంతకాల సేకరణ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యం లో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, కేరళ లాగ రేషన్ షాప్ లో 14 రకాల వస్తువులు ఇవ్వాలని నేడు మహిళలతో సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జయమ్మ, అండాలు, శారద, సుజాత లావణ్య, మున్సిపల్ అధ్యక్షురాలు శారద పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు తప్పనిసరి

## – కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు ప్రజా పాలన గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మేనేజర్ డి శ్రీధర్ రెడ్డి లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు అత్యంత అవసరమన్నారు. 14 సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ప్రజలు వివాహమైన వారు వారి పిల్లల పేర్లు జాబితాలో చేర్చేందుకు ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. నిత్యవసరాల కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ 2020 సంవత్సరం నుండి 6 కిలోల ఉచిత బియ్యం అందజేస్తున్నారని తెలిపారు. ఈ పథకాన్ని 2025 వరకు కొనసాగించారని అన్నారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారికి అంతమాత్రానికే పరిమిత మైనట్లు తెలిపారు. సరైన నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు అందకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సభాముఖంగా అసలైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, గోశిక వినయ్,బొంగు జంగయ్య తదితర నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యేని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ పర్యటనలో భాగంగా చౌటుప్పల్ మీదుగా వెళుతుండగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చౌటుప్పల్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి, బొబ్బిళ్ళ మురళి, కౌన్సిలర్ షరీఫ్, ఉడుగు శ్రీనివాస్‌లు సన్మానించారు.

# పంచాంగం ఆవిష్కరణ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఎదునోజు నరసింహ చార్య శిష్యులైన ఒకరు మునగాల యాదగిరి ఆచార్యులు గణితం చేసిన పంచాంగమును జ్యోతిష్య పరిశోధకులు కూరెళ్ళ నరసింహ చారి ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో అందోజు నాగభూషణం, అనుముల శ్రీనివాస్, దాసోజు బిక్షమాచారి, దాసోజు సంపూర్ణ చారి, పంతంగి మధు చారి, సంతోష్ కుమార్ శాస్త్రి, ఓంకారాచార్యులు, విశ్వనాథం,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి కి చెందిన చికూరు జయమ్మకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 55,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యింది.శుక్రవారం స్థానిక కౌన్సిలర్ అంతటి విజయ బాలరాజు సమక్షంలో లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయనిధి 55,000రూ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉబ్బు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య రావుల స్వామి బి.వెంకటేష్, చికురు యాదయ్య, సామకూర యాదయ్య,ఇప్ప వెంకటేష్ రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయి

## కౌన్సిలర్ నామా అరుణ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు అధైర్యపడవద్దని కౌన్సిలర్ నామా అరుణ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం 43వ వార్డు, నెహ్రూనగర్‌లో జరిగిన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ చదివిన జాబితాలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అర్హులైన అందిరికే అందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చి సభలు నిర్వహిస్తుందని వివరించారు. విడతల వారీగా ప్రజాప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు అందరికి అందుతాయని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు బత్తుల ఝాన్సీ, మున్సిపల్ అధికారులు, అర్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణాల్లో, గ్రామాల్లో చదివే జాబితా తుది జాబితాకాదు

## అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేయండి

## మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః పట్టణ, గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని, ఈనెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, జాబితాలో పేరు ఉంటే ఉన్నట్లు, లేకపోతే రానట్లు కాదని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయా పట్టణం, గ్రామాల్లో జరుగుతున్న సభలను ఉద్దేశించి శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పేదవాళ్ళల్లో బహు పేదవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయబరోసా, ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాల్లో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ దరఖాస్తు ఫారం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. సూర్యాపేట నియోజక వర్గంలోనే కాకుండా రాష్ట్రమంతా ఇదే పద్ధతి అవలంభించడం జరుగుతుందన్నారు. జాబితాలను ప్రకటించే క్రమంలో కొన్ని పొరపాట్లు దొర్లిన మాటలు వాస్తవమేనని వాటిని సవరించేందుకే మళ్లీ పట్టణ, గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇది నిరంతర ప్రక్రియ అని విడుతల వారీగా ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షం కావాలనే అనవసర రాద్ధాంతాలు సృష్టించుతుందని పేర్కొన్నారు. పేదవాడికి మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. పేదండ్లు అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజాప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు.

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సహకారంతో

# ప్రజలందరికి సంక్షేమ పథకాలు

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మాజీమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో ప్రజలందరికి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందజేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లతోపాటు, ఇందిరమ్మ ఆత్మీయబరోసాను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోని పక్షంలో ఈ వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు.

# ఓవర్ లోడింగ్ పై వాహన చోదకులకు అవగాహన

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః జిల్లా కేంద్రంలోని ఈనాడు జంక్షన్ వద్ద వాహన చోదుకులకు ఓవర్ లోడింగ్ పై ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హైవేలపై తిరిగే వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళితే కఠిన చర్యలు తప్పవన్నారు. హైవేలపై ఓవర్ లోడింగ్‌తో వెళ్తే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. సీటింగ్ కెపాసిటికి మించి ప్రయాణించి ప్రమాదాల బారినపడకుండా, ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

